ప్రజాశక్తి

గురువారం 2 మే 2024 — 8 పేజీలు



గుంటూరు



పల్నాడు



గుంటూరులో ఐటి టవర్లు నిర్మిస్తాం

- ఎన్నికల ప్రచారం టిడిపి అధినేత చంద్రబాబు
- గుంటూరులో భారీ ర్యాలీ - వైసిపి, కాంగ్రెస్ నుండి టిడిపిలోకి చేరికలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరులో ఐటి టవర్లు నిర్మించి ఇళ్ల వద్దే ఉద్యోగులు పనిచేసేలా కృషి చేస్తామని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రాత్రి గుంటూరులో భారీ ప్రదర్శన జరిగింది. ఎన్‌డిఎ కూటమి తరుపున టిడిపి అభ్యర్థులు పెమ్మసాని చంద్రశేఖర్, గల్లా మాధవి, నశీర్ అహ్మద్ ఆధ్వర్యంలో దాదాపు ఏడు కిలోమీటర్ల మేరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అగ్రభాగంలో చంద్రబాబు నాయుడు టాప్‌లెస్ వాహనంలో నిలబడి ప్రజలకు అభివాదం చేశారు. చంద్రబాబు వాహనానికి ఒకవైపు పెమ్మసాని చంద్రశేఖర్, మరోవైపు గల్లా మాధవి నిలబడి ర్యాలీని పర్యవేక్షించారు. తరువాత మార్గమధ్యలో నశీర్ అహ్మద్ వాహనం మీదకు వచ్చారు.

నిర్ణీత సమయం కంటే రెండు గంటల ఆలస్యంగా గుంటూరు వచ్చిన చంద్రబాబు నాయుడు స్థానిక ఇన్నర్ రింగ్‌రోడ్డు, అడవితక్కెళ్లపాడు, జెకెసి కళాశాల రోడ్డు, గుజ్జనగుండ్ల సెంటర్, విద్యానగర్, చంద్రమౌళినగర్, కొరిటపాడు, లాడ్జి సెంటర్, శంకర్ విలాస్, హిందూ కళాశాల కూడలి, మార్కెట్ సెంటర్ మీదుగా స్థభాస్థలి హిమనీ సెంటర్‌కు చేరుకున్నారు. ఈ 2లో



జనమంతా వచ్చి.. మద్దతుగా నడిచి..

- తాడేపల్లిలో సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు రోడ్ షో
- ముగ్గురోడ్డులో అడుగడుగునా పూలవర్షం
- నోట్ల దండతో సంఘీభావం

ప్రజాశక్తి-తాడేపల్లి

ఇండియా వేదిక బలపరిచిన మంగళగిరి నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు తాడేపల్లిలో బుధవారం రోడ్‌షో నిర్వహించారు. ఉదయం ఎనిమిది గంటలకు ముగ్గురోడ్డులోని బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి రోడ్ షో ప్రారంభించగా స్థానిక ప్రజలు అడుగడుగునా పూలవానంతో మద్దతు తెలిపారు. అనంతరం ఇందిరాగాంధీ బొమ్మ సెంటర్, ఆర్‌ఎంఎస్ కాలనీ, లంబాడీపేట, పోతురాజుస్వామి గుడి, రన్నింగ్ రూమ్ సెంటర్, మున్సిపల్ జోనల్ కార్యాలయం, నెహ్రూబొమ్మ సెంటర్, పద్మశాలీ బజార్, బోసుబొమ్మ సెంటర్, ఉండవల్లి సెంటర్ మీదుగా పోలకంపాడు వరకు 2.5 కిలోమీటర్లు అభ్యర్థితో పాటు జనం కూడా రోడ్‌షోలో పాల్గొన్నారు. పాస్టర్లు, చిరువ్యాపారులు, ఆటోడ్రైవర్లు, వివిధ రంగాల వారు అభ్యర్థిని కలిసి మద్దతు తెలిపారు. ఓటుతో పాటు నోటు కూడా అంటూ నోట్ల దండను జొన్నా శివశంకరరావు మెడలో వేశారు. నీళ్ల వారులు, హారతులతో పలు ప్రాంతాల్లో రోడ్‌షోకు ఘన స్వాగతం లభించింది. ఎండ అధికంగా 2లో



కేంద్రం మార్గదర్శకాల మేరకే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్

వైసిపి నరసరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా


ప్రజలకు వారి భూములపై సర్వ హక్కులు కల్పించటమే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ముఖ్య ఉదేశమని వైసిపి నరసరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ చట్టంపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. బుధవారం స్థానిక ప్రకాష్ నగర్‌లో వైసిపి కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో జీవో ఎలా వస్తుందని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వచ్చిందేగాని రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదన్నారు. అమరావతి రాజధాని అంశంలో వైపిపిని విమర్శిస్తున్నారని, ఎన్‌డిఎ కూటమి మేనిఫెస్టోలోనూ ఈ అంశం లేదని చెప్పారు. ఆయనవెంట నాయకులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, డాక్టర్ కొండపల్లి వెంకటేశ్వరరావు ఉన్నారు.

ఎర్రజెండాకు మద్దతుగా కార్మిక, కర్షకులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్



వడ్డేశ్వరంలో మాట్లాడుతున్న వి.కృష్ణయ్య



నరసరావుపేటలో జెండావిష్కరణ

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వా విధానాలను, ప్రధాని మోడీ నిర్ణయాలను దేశవ్యాప్తంగా కార్మిక, కర్షకులు వ్యతిరేకిస్తున్నారని, వారంతా ఎర్రజెండాకు మద్దతుగా నిలుస్తున్నారని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య అన్నారు. మేడేను బుధవారం తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలోని కేబీ భవన్ వద్ద రైతు, కౌలురైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతు, వ్యవసాయ కార్మిక, కౌలురైతు సంఘాల జెండాలను సీనియర్ నాయకులు వై.కేశవరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు ఆవిష్కరించారు. కృష్ణయ్య మాట్లాడుతూ వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను నిర్వీర్యం చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర పన్నిందని, నల్ల చట్టాలను రైతులు పోరాటం ద్వారా తిప్పికొట్టారని చెప్పారు. రాష్ట్రంలో బిజెపితో పొత్తు పెట్టుకున్న టిడిపి, జనసేన, తొత్తుగా వ్యవహరిస్తున్న వైసిపిలనూ వ్యతిరేకించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్మికులు పోరాడి సాధించకుండా 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా మార్చటం కార్మిక రంగాన్ని దెబ్బతీయటమేనని, ఈ విధానాలకు వ్యతిరేకంగా ఎర్రజెండా నిత్యం పోరాడుతోందని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కూని చేస్తున్న ఎన్‌డిఎ కూటమిని రానున్న ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని, ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వి.శివనాగరాణి, అప్పలస్వామి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.



నియమావళిని ఖచ్చితంగా పాటించాలి

ప్రజాశక్తి-గుంటూరు

రాజకీయ పార్టీలు, ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ప్రచార కార్యక్రమంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కచ్చితంగా పాటించాలని గుంటూరు జిల్లా ఎన్నికలాధికారి, కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా స్థాయి స్టాండింగ్ కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. అధ్యక్షత వహించిన జిల్లా ఎన్నికలాధికారి మాట్లాడుతూ ప్రార్థనాలయాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించకూడదన్నారు. ప్రచార కార్యక్రమాల పర్యవేక్షణకు, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే చర్యలను అరికట్టడానికి ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు, ఎఫ్‌ఎస్టీ బృందాలు, ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలు, నిరంతరం నిఘాతో తనిఖీలు నిర్వహిస్తున్నాయన్నారు. కోడ్‌ను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు. సీవిజిల్ యాప్ ద్వారా వచ్చిన 286 ఫిర్యాదుల్లో 279 (98 శాతం) నిర్దేశించిన 100 నిమిషాల వ్యవధిలోనే పరిశీలించినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై 60 కేసులు నమోదు చేశామన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైని) పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ఎంసీసీ నోడల్ అధికారి వీరాచారి, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



అభివృద్ధి, సంక్షేమం జగన్‌తోనే సాధ్యం: ఎమ్మెల్యే పిన్నెల్లి

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని ప్రభుత్వ విప్ మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండాది గ్రామంలో ఆయన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా తమ గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి గ్రామ నాయకులు అభిమానులు పార్టీ కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సర్పంచ్ సైదారెడ్డి పాల్గొన్నారు..

ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసిన బీసీవై నేతలు

ప్రజాశక్తి-మంగళగిరి

బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ పై జరిగిన దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర ఎన్నికల అధికారికి ముఖేష్ కుమార్ మీనా కు బుధవారం ఆయన కార్యాలయంలో కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో తోట శివరాం ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో ఉన్న బోడె రామచంద్ర యాదవ్ పై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ అక్కడ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త తోటా శివరాం ప్రసాద్ యాదవ్, బీసీవై పార్టీ నాయకులతో సతీష్ లు ఆ ఫిర్యాదులో కోరారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా ఎన్నికల్లో పోటీ చేయవచ్చని, అది వారి హక్కు, కానీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆయన వర్గీయులు తమ వాహనాలను ధ్వంసం చేసి బోడే రామచంద్ర యాదవ్ పై హత్యాయత్నం చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఈ సంఘటనపై తమకు న్యాయం జరగని పక్షంలో భారత ఎన్నికల అధికారికి, సుప్రీంకోర్టు కి వెళ్తామని తోట శివరాం ప్రసాద్ యాదవ్ చెప్పారు.

టిడిపి శ్రేణుల ప్రచారం

ప్రజాశక్తి - మాచర్ల

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగనే పెన్షన్‌దారుల ఇంటి వద్దనే ప్రతి నెల రూ 4వేలు అందజేస్తామని ప్రజలకు వివరిస్తూ పట్టణంలో అన్ని వార్డులలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రచారం చేస్తున్నారు.బుధవారం పట్టణంలోని అన్ని వార్డులలో వార్డు కమిటీలు బిజెపి, జనసేన బలపర్చిన టిడిపి ఎంపి అభ్యర్ధి శ్రీక్రిష్ణదేవరాయులు, మాచర్ల ఎమ్మెల్యే అభ్యర్ధి బ్రహ్మానందరెడ్డిలను గెలిపించాలని కోరారు.

ఆలోచింపజేసిన బెస్ట్ ఫ్రం వేస్ట్



ప్రజాశక్తి-తాడేపల్లి

ఎంటిఎంసి బాలోత్సవం ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి శిక్షణా శిబిరం నాల్గో రోజైన బుధవారం విద్యార్థులు బెస్ట్ ఫ్రం వేస్ట్ వివిధ కళా రూపాలను తయారు చేసి ఔరా అనిపించారు. పనికి రాని వస్తువు నుంచి కూడా అద్భుతమైన కళా ఖండాలను తీర్చిదిద్దారు. ఉపాధ్యాయు రాలు వి.స్వాతి పూర్ణిమ పిల్లల చేత అద్భుతాలు చేయించారు. అమరావతి ఐకాన్‌లో జరుగుతున్న ఈ శిక్షణకు పెద్ద ఎత్తున పిల్లలు హాజరయ్యారు. ఆర్గనైజర్లు రమ్య, కల్యాణి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.









జనమంతా వచ్చి.. మద్దతుగా నడిచి..

(మొదటి పేజీ తరువాయి)

ఉండటంతో బోసుబొమ్మ సెంటర్‌లో చింతా శ్రీరామ్ మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. పోలకంపాడులో ప్రజలు తమ సమస్యలపై అర్జీలిచ్చారు. 70 ఏళ్ల నుంచి నివాసం ఉంటున్న బాపనయ్యనగర్ వాసులు పట్టాలివ్వాలని సైకం వెంకటనారాయణ ఆధ్వర్యంలో విన్నవించారు. గత ప్రభుత్వ హయాంలో ఇక్కడ ఉన్న ఇళ్లను తొలగించి రోడ్డు వేయాలని టిడిపి భావించి ఇప్పుడు మాత్రం పట్టాలిస్తామంటూ లోకేష్ చెబుతున్నారని అన్నారు. గతంలో అధికారంలోకి వస్తే పట్టాలిస్తామని వైసిపి మాట ఇచ్చి తప్పిందని అన్నారు. బాపనయ్యనగర్ ఏర్పాటు సిపిఎం ఆధ్వర్యంలోనే జరిగిందని, పట్టాలు కూడా ఆ పార్టీ ద్వారానే వస్తాయని తాము భావిస్తున్నామని విశ్వాసం వ్యక్తం చేశారు.



ప్రత్యేక హోదా ఇండియా వేదిక ద్వారానే సాధ్యం

రాష్ట్రానికి ప్రత్యేక హోదా, వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలుపుదల, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ ఇండియా వేదిక ద్వారానే సాధ్యమని జొన్నా శివశంకరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.నేతాజీ, రూరల్ కార్యదర్శి డి.వెంకటరెడ్డి అన్నారు. రోడ్ షోలో భాగంగా వివిధ సెంటర్లలో ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని, అటువంటి బిజెపితో టిడిపి, జనసేన పార్టీలు ప్రత్యక్షంగా పొత్తు పెట్టుకుని ముందుకు సాగడం ప్రజల ప్రయోజనాలకు ముప్పని అన్నారు. 22 మంది ఎంపీలు ఉన్న వైసిపి ఏనాడు రాష్ట్ర హక్కుల గురించి, హోదా గురించి నోరెత్తలేదని విమర్శించారు. ఇప్పటివరకు రెండు దశల పోలింగ్‌లలో ఎన్‌డిఎ కూటమికి ఎదురుగాలి వీస్తోందని, అందుకే మతాల మధ్య చిచ్చుపెట్టి లబ్ధి పొందానికి మోడీ మాట్లాడుతున్నారని, మోడీతోపాటు బిజెపి నాయకుల వ్యాఖ్యలు దేశ సమగ్రతకు విఘాతమని చెప్పారు. నిత్యం ప్రజల కోసం పని చేసే ఎర్రజెండా అభ్యర్థులకు మద్దతుగా ప్రజలు నిలవాలని, మంగళగిరి ఎమ్మెల్యేగా శివశంకరరావును గుంటూరు ఎంపీగా సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.మురళీకృష్ణ, ఎం.సూర్యారావు, ఎంబివికె బాధ్యులు పి.విజయ, సిపిఎం తాడేపల్లి పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, నాయకులు డి.శ్రీనివాసకుమారి, కె.కరుణాకరరావు, వి.దుర్గారావు, ఎస్.ముత్యాలరావు, పి.గిరిజ, ఎం.శ్రీనివాసరెడ్డి, డివి భాస్కరరెడ్డి, డి.యోహాన్, వై.బర్నబస్, ఐ.ఇస్సాక్, డి.విజయంబాబు, ఎం.లీలమ్మ, గోపమ్మ, ఎం.లలితమ్మ, పావని, కె.లక్ష్మయ్య, చిన్ని, ఫిరోజ్, కె.బాబూరావు, వై.శ్రీనివాసరావు, నల్లగొర్ల శ్రీను, జి.శ్రీను, సిహెచ్.శ్రీరామ్, ఎమ్‌డి బాబ్జీ, పి.నాగేశ్వరరావు, నాగబాబు, రామకృష్ణ, ఎస్.వెంకటనారాయణ, కాంగ్రెస్ నాయకులు డి.సామ్యేలు, సిపిఐ నాయకులు టి.వెంకటయ్య, ఎం.డాంగే పాల్గొన్నారు.



బుధవారం సాయంత్రం నులకపేట, సుందరయ్య ప్రెస్ కాలనీ, తెల్లక్వారీ, వడ్డెరపాలెం, ప్రకాష్ నగర్ తదితర ప్రాంతాల్లో జరిగిన పాదయాత్రకు పెద్దఎత్తున స్పందన వ్యక్తమైంది. ఎక్కడికక్కడ మహిళలు హారతులు పడుతూ, పూలు జల్లుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సూర్యారావు మాట్లాడుతూ మతం పేరుతో బిజెపి ప్రజల మధ్య చీలికలు తెస్తోందన్నారు. సిపిఎం నాయకులు వి.దుర్గారావు మాట్లాడుతూ సిమెంటు ఫాక్టరీ సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకుంటే ఎన్నికల అనంతరం పెద్దఎత్తున పోరాటం చేస్తామన్నారు.

ఇళ్లను వేలం వేస్తామంటున్నారు...

బకాయిల చెల్లింపునకు ఆరు రోజులే గడువు ఉందంటూ కెనరా బ్యాంక్ అధికారులు నోటీసులిస్తూ బెంబేలెత్తిస్తున్నారని టిడ్కో గృహాల లబ్ధిదారులు జొన్నా శివశంకరరావు ఎదుట వాపోయారు. పెనుమాకలో టిడ్కో గృహాల సముదాయాల వద్ద బాధితులను సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు, రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి కలిసి లబ్ధిదారులకు ధైర్యం చెప్పారు. లబ్ధిదార్లు మాట్లాడుతూ బంగారం తాకట్టు పెట్టి ఇంటి లోను కట్టాలంటూ ఒత్తిడి తీసుకొస్తున్నారని, ఆరు రోజుల్లోపు కట్టకపోతే మొండి బకాయిల పేరుతో పేపర్ ప్రకటన చేస్తామని, పేపర్ యాడ్ నిమిత్తం ఒక్కొక్కరు మరో రూ.ఐదు వేలు అదనంగా చెల్లించాలని అంటున్నారని, ఇళ్లను వేలం వేస్తామని చెబుతున్నారని వాపోయారు. శివశంకరరావు మాట్లాడుతూ లబ్ధిదారులు బకాయిలు చెల్లించేందుకు బ్యాంకు అధికారులు సమయం ఇవ్వాలన్నారు. బ్యాంకు ఇచ్చిన నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేస్తే ఆందోళనకు దిగాల్సి వస్తుందని రవి హెచ్చరించారు. బాధితులకు సిపిఎం అండగా నిలబడుతుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్‌కె ఎర్రపీరు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరులో ఐటి టవర్లు నిర్మిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

సందర్భంగా జరిగిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ రాజధాని జిల్లాగా ఉన్న గుంటూరు ఎంతో అభివృద్ధి చెందాల్సి ఉందని, తాను ప్రారంభించిన యుజిడి పనులు వైసిపి ప్రభుత్వం పక్కన పెట్టిందని అన్నారు. 2019లో టిడిపి గెలిచి ఉంటే అమరావతి పూర్తయ్యేదని తెలిపారు. వైసిపి గెలవడంతో రాజధాని నిర్వీర్యమైందన్నారు. వైఎస్ జగన్ బిజెపితో అంతర్గత పొత్తులో ఉన్నారని, తాను రాష్ట్ర ప్రయోజనాల కోసం కొత్తగా బిజెపితో పొత్తుపెట్టుకున్నానని తెలిపారు. 2014 నుంచి 2018 వరకు బిజెపితో పొత్తులో ఉన్నా ఒక్క మైనార్టీకి కూడా ఇబ్బంది కలిగించలేదన్నారు. టిడిపి మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తుందని చెప్పారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ లకు 50 ఏళు దాటితే పింఛన్లు వస్తాయన్నారు.

ముస్తాఫాపై ధ్వజం

గుంటూరు ఎమ్మెల్యే ముస్తాఫా గుట్కా, సిగరెట్ల వ్యాపారంలో మునిగి తేలుతూ అభివృద్ధిని మరిచారని చంద్రబాబు ధ్వజమెత్తారు. సిగరెట్ల ముసుగులో గుంటూరులో గంజాయి వ్యాపారం సాగుతుందన్నారు. గుంటూరులో వైసిపి అభ్యర్థులు డబ్బును వెదజల్లుతున్నారని తెలిపారు.

గల్లా మాధవికి కితాబు

చంద్రబాబు పాల్గొన్న ర్యాలీలో గుంటూరు పశ్చిమ అభ్యర్థి గల్లా మాధవి చురుగ్గా పాల్గొన్నారు. ఒక చేత్తో వాహనాన్ని పట్టుకుని మరోవైపు ర్యాలీని క్రమబద్ధీకరిస్తున్న ఆమెను చంద్రబాబు మెచ్చుకున్నారు. గుంటూరు పశ్చిమకు సరైన అభ్యర్థివి దొరికావమ్మ.. రౌడీలు అధికంగా ఉండే ప్రాంతంలో పురుషులతో సమానంగా ధైర్యంగా వ్యవహరించావు.. అని కితాబిచ్చారు

వైసిపి నేతల చేరిక

టిడిపి లోక్‌సభ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గుంటూరు డిప్యూటీ మేయర్ సజీల, ఆమె తండ్రి షౌకత్, మాజీ ఎమ్మెల్యే నంబూరు సుభాని, గుంటూరు మిర్చి యార్డు వైస్ చైర్మన్ షేక్ మాబూ సుభానీ, కాంగ్రెస్ నాయకులు సవరం రోహిత్, ప్రత్తిపాడు నియోజకవర్గంలో 41 వ డివిజన్ కార్పొరేటర్ సుశ్మిత పద్మజ, ఎంపిటిసి నాగరాజు, మాజీ సర్పంచ్ అచ్చిరెడ్డి, డి.శివబాబు తదితరులు చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరారు.



ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ తదితరులు

చిప్స్ కాలేజిలో దివీస్ లేబోరేటరీస్ ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-గుంటూరు

చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కాలేజిలో దివీస్ లేబోరేటరీస్, హైదరాబాద్ వారి సౌజన్యంతో కళాశాలలో ఫైనల్ ఇయర్ బి.ఫార్మసీ విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. వివిధ కళాశాలల నుండి 120 మంది విద్యార్థులు పాల్గొనగా 71 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యాధర తెలియజేశారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు వార్షిక ఆదాయం రెండున్నర లక్షలుగా ఉంటుందని, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్ అధికారి తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులకు కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, సెక్రెటరీ డాక్టర్ సి.ఎన్.శ్రీనివాస్, ట్రెజరర్ రాయపాటి గోపాలకృష్ణ అభినందనలు తెలియజేశారు.

నమ్మారో... నట్టేట ముంచేస్తారు

విశ్వసనీయత లేని వాగ్దానాలను నమ్మొద్దు : విడదల రజిని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తాము చేయగలిన హామీలను మాత్రమే ఇస్తామని, చేయలేని వాగ్ధానాలు చేసి తరువాత పలాయనవాదం అవలంభించడం తమ నైజం కాదని రాష్ట్ర మంత్రి విడదల రజని అన్నారు. పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆమె బుధవారం గుంటూరు నగరం 32, 38 డివిజన్లలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిశారు. చేశారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ 2014 ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు మరోసారి అడ్డగోలు హామీలు ఇచ్చి, మాయమాటలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి రావాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలకు అన్నీ తెలుసనని, చంద్రబాబుకు ఓట్లేస్తే నట్టేట ముంచుతారనే అవగాహన ప్రజలకు ఉందని చెప్పారు. టిడిపి ఏరు దాటక తెప్ప తగలేసే రకం అని స్పష్టం చేశారు. నాయకుడంటే ఒక నమ్మకం ఉండాలని చెప్పారు. ప్రజల్లో నమ్మకం కోల్పోయిన వారంతా కూటములు కట్టి ఏదో రకంగా గెలవడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. సున్నా పక్కన ఎన్ని సున్నాలు చేర్చినా వాటికి విలువ ఉండదని తెలిపారు. విశ్వసనీయత లేని నాయకులు ఎంతమంది కలిసినా ఫలితం శూన్యమని చెప్పారు. విశ్వసనీయతకు మారుపేరైన సిఎం జగన్ వైపు ప్రజలు ఉన్నారని అన్నారు. ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా పోటీ చేస్తున్న కిలారి రోశయ్యకు ఫ్యాను గుర్తు మీద ఓట్లు వేసి గెలిపించవలసిందిగా కోరారు. తొలుత మంత్రి రజిని బ్రాడీపేట 6వ లైనులో ప్రచారం చేశారు. సాయంత్రం జరిగిన ఎన్నికల ప్రచారంలో గుజ్జనగుండ్ల సెంటర్, ఎల్ఐసీ కాలనీ తదితర ప్రాంతాల్లో మంత్రి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో 32వ డివిజన్ కార్పొరేటర్ ఈచంపాటి ఆచారి, డివిజన్ అధ్యక్షుడు రత్నప్రసాద్,జ్వాలా నరసింహారావు, 36వ వార్డు అధ్యక్షుడు బొగిశం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా నిలుస్తాం

వైసిపి తూర్పు నియోజకవర్గ అభ్యర్థి నూరిఫాతిమా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి :పేదలకు అండగా నిలిచేది వైసిపి ప్రభుత్వమేనని ఆపార్టీ గుంటూరు తూర్పు అభ్యర్థి నూరిఫాతిమా తెలిపారు. గుంటూరులోని 11వ డివిజన్‌లోని పొన్నూరురోడ్డు ఆనంద్‌పేట 7 వ లైనులో బుధవారం ఆమె పర్యటించారు. ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని 12వ డివిజన్ ఓల్డ్ పోలీస్ లైన్ ప్రాంతానికి చెందిన మైనార్టీల కుటుంబాలు సయ్యద్ రోషన్ ఆధ్వర్యంలో టిడిపి, జనసేన నుంచి వైసిపిలో చేరారని ఫాతిమా తెలిపారు. పార్టీ కండువా కప్పి వారిని వైసిపిలోకి ఆహ్వానించారు. సిఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమపథకాలను చూసి ప్రజలు ఆకర్షితులై వైసిపిలో చేరుతున్నారని తెలిపారు. వైసిపికి లభిస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక సిఎం జగన్‌పై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నారని తెలిపారు.పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందని తెలిపారు.పేద కుటుంబాలకు వైసిపి అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు వంగవీటి నరేంద్ర ,అసెంబ్లీ పరిశీలికులు గులాం రసూల్ గారు, నాయకులు జియా ఉర్ రెహమాన్ వార్డు ప్రెసిడెంట్ సలీమ్,క్లస్టర్ ఇంచార్జి హన్ను భాయ్, ఇనైతుల్లా ,నహంతుల్లా, గౌస్ ఖాన్, లియకాత్, అంజుమాన్ అధ్యక్షులు అబ్దుల్ కర్నూమా , వైసిపి నాయకులు అభిద్, రహంతుల్లా, రోషన్,ఫెయిరోజ్,స్లాంషుద్దీన్, రబ్బానీ,జహీర్,హమేద్,జోఫ్రాన్ ఫరూక్,ఖలీద్,జెలాని, అబ్దుల్లా, ,అస్లాం,గాలిబా, బుడా,మేరా,షాబ్ జోన్,రషీద్ పాల్గొన్నారు. తరువాత వైసిపి యువజన విభాగం ఆధ్వర్యంలో స్థానిక బిఆర్ స్టేడియం



టిడిపి, జనసేనను వీడిని వారిని వైసిపిలోకి ఆహ్వానిస్తున్న నూరిఫాతిమా

వద్ద గంగానమ్మ ఫంక్షన్ హాలులో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి నూరి ఫాతిమా అధ్యక్షత వహించారు. రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, ముస్తాఫా, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి తదితరులు మాట్లాడుతూ నూరిఫాతిమా విజయం కోసం కృషి చేయాలని కోరారు.

ఘనంగా సోమేపల్లి జయంతి

ప్రజాశక్తి-గుంటూరు :స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని అన్నమయ్య గ్రంధాలయ ప్రాంగ ణంలో సోమేపల్లి వెంకట సుబ్బయ్య జయంతి వేడుకలు ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం, గుంటూరు జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ వెలువోలు నాగరాజ్యలక్ష్మి అధ్యక్షత వహించి మాట్లాడుతూ సోమేపల్లి వారి సాహిత్యం మట్టి పరిమళాలు వెదజల్లుతుందని, గ్రామీణ జీవితంతో పెనవేసుకొని ఉంటుందని తెలిపారు. ముఖ్యవక్త తోటకూర వెంకటనారాయణ మాట్లాడుతూ సోమేపల్లి సమర్ధవంతమైన అధికారిగా మంచి మనసున్న సాహితీ వేత్తగా సోమేపల్లి వారు ప్రశంశ లందుకున్నారని తెలిపారు. పొన్నూరు వెంకట శ్రీనివాసులు మాట్లాడుతూ సోమే పల్లి ఆంధ్రప్రదేశ్ రచయి తల సంఘం, గుంటూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షులుగా ఎన్నో గొప్ప కార్యక్రమాలు నిర్వహించి సాహితీ వల్లభుడిగా యశస్సు పొందారని తెలుపుతూ, ఆయన రచనల్లో రైతు జీవితం, మట్టి పరిమళాలు, గ్రామీణ వాతావరణం, మానవ సంబంధాలు, ఆత్మీయ అనుబంధాల సుగంధాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. నానీల చిన్నాన్నగా తెలుగు రాష్ట్రలలో పేరు గడించారన్నారు. కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ మాట్లాడుతూ ఆడంబారానికి విలువియ్యని ఉన్నత వ్యక్తిత్వం సోమేపల్లి సొంతమని, అనేక సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతరం కవులను ప్రోత్సాహం అందించిన వారి సాహితీ సేవ మరువరానిదని తెలిపారు.అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ వారు నిర్వహించిన అనేక కార్యక్రమాలలో పాలుపంచుకున్న విశేషాలను, తమ మధ్య ఉన్న సాహిత్యానుబంధాన్ని తెలిపారు. అనంతరం ఎస్. ఎం. సుభాని, శర్మ సిహెచ్ నిర్వహించిన కవిసమ్మేళంలో పలువురు కవులు కవితలు వినిపించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి దేవస్థానం అధ్యక్షులు చిటిపోతు మస్తానయ్య, సోమేపల్లి కుటుంబ సభ్యులు, యువ కవి వశిష్ఠ సోమేపల్లి, నానా, ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ఉపాధ్యక్షులు బొమ్ము ఉమామహేశ్వరరెడ్డి, ప్రధాన కార్యదర్శి చలపాక ప్రకాష్ పాల్గొన్నారు.









పోరాట స్ఫూర్తి మేడే

పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఎర్రజెండావిష్కరణలు - హక్కుల కోసం పోరాటాలకు పిలుపు








ప్రజాశక్తి - పల్నాడు జిల్లా విలేకర్లు

మేడే సందర్భంగా బుధవారం పల్నాడు జిల్లా వ్యాప్తంగా వివిధ రంగాల కార్మికులు ఎర్ర జెండాలను ఆవిష్కరించారు. సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో భాగంగా **నరసరావుపేట** ఆర్టీసీ డిపో వద్ద గల ఆటో వర్కర్స్ యూనియన్ జెండాను యూనియన్ నాయకులు వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు జి.విజయ్‌కుమార్ మాట్లాడుతూ చికాగో అమరవీరుల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు అడుగడుగునా శ్రమదోపిడీకి గురవుతున్నారని చెప్పారు. 8 గంటల పని విధానం అమలు కావడం లేదని, అరకొర వేతనాలు, అత్తెసరు కూలి అన్నట్లుగా పరిస్థితి తయారైందని, పని భద్రత కరువై దినగండంగా కాలం వెళ్లదీస్తున్నారని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్‌లతో కార్మికులకున్న కొద్దిపాటి హక్కులు కోల్పోవాల్సిన ప్రమాదం ముంచుకొచ్చిందన్నారు. 8 గంటల పని దినాలు పోయి 12 గంటలకు చేరిందన్నారు. వారాంతపు సెలవులు అనే అంశాన్ని ఎత్తివేయడంతో యాజమాన్యాలు సెలవులు ఇవ్వకుండా శ్రమ దోపిడీకి పాల్పడుతున్నాయని విమర్శించారు. వీటికి వ్యతిరేకంగా కార్మికవర్గమంతా ఉద్యమించి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. బ్రహ్మయ్య, శ్రీను పాల్గొన్నారు. విన్నర్స్ మార్బుల్ అండ్ గ్రానైట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గడియార స్తంభం సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జెండాను తాలూకా తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వి.సత్యనారాయణ ఆవిష్కరించారు. మున్సిపల్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు, భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి సిలార్ మసూద్, యూనియన్ అధ్యక్షులు వి.పాండు, జె.చిన్న, మల్లికార్జునరావు, బిలాల్ పాల్గొన్నారు. ఎల్ఐసి కార్యాలయం వద్ద సిఐటియు జెండాను నబీబాజీ ఆవిష్కరించారు. వీరాంజనేయులు, ప్రసాద్ పాల్గొన్నారు. మల్లమ్మ సెంటర్లో జెండాను డి.ఫ్రాన్సిస్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జెండాను నాగభూషణం ఆవిష్కరించారు. చిన్నఅల్లాబక్షు, సోమశేఖర్, డి.శివకుమారి, సిలార్ మసూద్ పాల్గొన్నారు. ఆర్టీసీ గ్యారేజ్ వద్ద ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగస్తుల యూనియన్ (సిఐటియు) సీనియర్ నాయకులు పెద్ద సింగ్ మస్తాన్‌రావు ఆవిష్కరించారు. యోహాను సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) కార్యాలయం వద్ద జెండాను యూనియన్ ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు ఆవిష్కరించారు. ఏరియా వైద్యశాల వద్ద యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) జెండాను 108 ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అప్పారావు ఆవిష్కరించారు. కరెంట్ ఆఫీస్ వద్ద గల మున్సిపల్ వర్కర్స్ 1వ డివిజన్ మస్టర్ పాయింట్ వద్ద జెండాను గుంటూరు విజయకుమార్ ఆవిష్కరించారు. ఆర్టీసీ గ్యారేజ్ వద్ద ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో జెండాను లలిత్ ప్రసాద్, డిపో సెక్రటరీ కోటేశ్వరావు ఆవిష్కరించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద జెండాను ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటూరు మల్లేశ్వరి ఆవిష్కరించి మాట్లాడారు. 42 రోజుల సమ్మె ద్వారా అంగన్వాడీలు తమ డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించేలా చేసుకున్నారని, అయితే ఇంకా కొన్ని జీవోలు విడుదల కావాల్సి ఉందని చెప్పారు. ఎన్ని చట్టాలు వచ్చినా కనీస వేతనాలు అమలు చేయటం లేదన్నారు. వాటి అమలు కోసం మేడే స్ఫూర్తితో పోరాడదామన్నారు. నాయకులు మాధవి, నిర్మల, విజయలక్ష్మి పాల్గొన్నారు. **మాచర్ల** పట్టణంలోని పలు చోట్ల మేడే జెండావిష్కరణలు చేశారు. మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా కార్మికలోకం ఐక్యంగా ఉద్యమించే సమయం ఆసన్నమైందని సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులునాయక్ అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న పాలక ప్రభుత్వాలకు వ్యతిరేకంగా అన్ని రంగాల కార్మికులు ఐక్యంగా పోరాడాలన్నారు. కార్మిక హక్కులను హరిస్తూ కేంద్రంలోని బిజెపి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తిప్పికొడదామన్నారు. బి.మహేష్, సురేష్, వెంకటరావు, శోభన్‌కుమార్, మహేష్, కె.రమణ పాల్గొన్నారు. సిపిఐ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. ఎం.బాబురావు, ఎన్.రంగస్వామి, బాషా, వి.అప్పారావు పాల్గొన్నారు. **విజయపురిసౌత్** లాంచీ స్టేషన్ వద్ద జెండాను ఆవిష్కరించారు. ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో ప్రదర్శన చేశారు. ఎస్.ఆంజనేయులు నాయక్, బి.మహేష్, టూరిజం యూనియన్ నాయకులు పి.వీరారెడ్డి మాట్లాడారు. తాళ్లపల్లి పవర్ గ్రిడ్ కార్మికులు జెండాను ఆవిష్కరించారు. సిఐటియు మండల అధ్యక్షుడు జకరయ్య, పవర్ గ్రిడ్ యూనియన్ నాయకులు రామయ్య, కె.దత్తు, విజయపురి సౌత్ ఆటో యూనియన్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్లా, శ్రీను, యు.మార్క్, స్వామి, రాజేష్, మల్లికార్జున, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. **సత్తెనపల్లి** పట్టణంలో డప్పుల మోత, కార్మికుల కోలాహలం, హక్కుల నినాదాల మధ్య పలుచోట్ల ఎర్రజెండా ఆవిష్కరణలు జరిగాయి. సిపిఎం కార్యాలయంపై సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య, పాత బస్టాండ్ సెంటర్లో, ఎ.వీరబ్రహ్మాం, చేనేత సొసైటీ వద్ద జి.ఏసురత్నం, కొత్తపేట భావనరుషి నగర్‌లో డాక్టర్ మామిడి ఆదినారాయణ, మున్సిపల్ చౌక్ స్తూపం వద్ద ఎ.ప్రసాద్‌రావు, జెండా చెట్టు వద్ద షేక్ సాయిబా, గార్లపాడు బస్టాండ్ సెంటర్లో సిఐటియు పట్టణ కార్యదర్శి సాల్మన్ రాజు, మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు చింతకుంట్ల పెద్ద వెంకయ్య, మన గ్రోమోర్ వద్ద టి.సదానందరావు, మార్కెట్ యార్డు వద్ద సిఐటియు మండల కార్యదర్శి పి.మహేష్, అంబేద్కర్, రైల్వే స్టేషన్ వద్ద షేక్ రవూఫ్, వడ్డవల్లి పోలేరమ్మ గుడి వద్ద బి.మహేష్ ఆవిష్కరించారు. ప్రజాశక్తి ప్రచురించిన 'మే డే' ప్రత్యేక అనుబంధాన్ని భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) పల్నాడు జిల్లా అధ్యక్షులు అవ్వారు ప్రసాద్‌రావు గార్లపాడు బస్టాండ్ సెంటర్లో భవన నిర్మాణ కార్మికుల అడ్డాలో భవన నిర్మాణ కార్మికుల సమక్షంలో ఆవిష్కరించారు. నాయకులు పి.సూర్యప్రకాశరావు, ఎం.జగన్నాథరావు, తాతారావు, సైదమ్మ, కె.శివదుర్గారావు, బి.పానకలు, జి.శ్రీను, షేక్ సైదులు, జి.సాల్మన్‌రాజు, డి.రామకోటేశ్వరరావు, ఎ.శౌరీలు, మరియదాసు పాల్గొన్నారు. **సత్తెనపల్లి** మండలం రెంటపాళ్లలో సిఐటియు జెండాను నాయకులు షేక్ నాగుల్ మీరా, ఫణిదంలో సిపిఎం సీనియర్ నాయకులు షేక్ హుస్సేన్‌షా ఆవిష్కరించారు. సిపిఎం మండల కార్యదర్శి పి.మహేష్ మాట్లాడారు. ఎం.నరశింహారావు, సిహెచ్.లక్ష్మీనారాయణ బి.రామారావు, భగత్, అనూష, మేరమ్మ, సుజాత పాల్గొన్నారు. **చిలకలూరిపేట** విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ మాట్లాడుతూ మేడే అంటే కార్మికుల హక్కుల కోసం ఒక ప్రతిజ్ఞ దినంగా భావించాలన్నారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో జెండాను సిఐటియు మండల కార్యదర్శి పి.వెంకటేశ్వరుర్ల ఆవిష్కరించారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో, మానుకొండువారిపాలెంలో జెండాలను ఆవిష్కరించారు. జయ రాజశేఖర్, వెంకట్రావు, ఎస్‌కె సుభాని, సిహెచ్.సుబ్బారావు, బి.కోటానాయక్, కోటేశ్వరరావు, వెంకట కోటయ్య, ఎస్.బాబు, కె.రోశయ్య, పి.భారతి, పి.పద్మ, పి.రాజు, సుభాని, ఎస్.వీరబాబు పాల్గొన్నారు. ఆవిష్కరించారు. **పిడుగురాళ్ల** పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో పలుచోట్ల ఎర్రజెండాలను ఆవిష్కరించారు. అంగన్వాడి యూనియన్ అధ్యక్షులు హజ్రా, సున్నంమిలు వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జయరాజు, రైస్ మిల్ అండ్ రిక్షా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కె.పుల్లయ్య, పిల్లుట్ల రోడ్డు ఆటోవర్క సీనియర్ నాయకులు సిహెచ్ ముక్కంటి, సివిల్ సప్లై మఠావర్కర్స్ యూనియన్ ఎస్.వెంకటకృష్ణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎ.రామారావు, ఆంధ్రాబ్యాంక్ ఆటో వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు టి.శ్రీనివాసరావు తదితరులు జెండాలు ఎగుర వేశారు. బ్యాంక్ సెంటర్లో బహిరంగ సభ నిర్వహించగా టి.శ్రీనివాసరావు మాట్లాడారు. షేక్ బాబు, ఎన్.శ్రీనివాసరావు, సామేలు, తిరుపతి, జయరాజు, శివయ్య, మునీర్, డి.శాంతమణి, శివకుమారి, జయశ్రీ పాల్గొన్నారు. **నకరికల్లులో** అద్దంకి - నార్కెట్‌పల్లి రాష్ట్ర రహదారిలోని వై జంక్షన్ వద్ద జెండాను వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.లక్ష్మీశ్వరరెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. కుంకలగుంటలో గాంధీ బొమ్మల సెంటర్లో సిఐటియు జెండాను పి.సత్యనారాయణరాజు ఆవిష్కరించారు. సిపిఎం మండల కార్యదర్శి పిచ్చారావు, నాయకులు లక్ష్మారెడ్డి, కొండా నాయక్, అప్పిరెడ్డి, సిహెచ్.కోటేశ్వరరావు, జి.హెబ్సిబా, జె.బాలమ్మ భాయి, వాసు, ఎస్.పెద్దబ్బాయి, ఎం.వీరాంజనేయులు పాల్గొన్నారు. **అచ్చంపేట** మెయిన్ రోడ్డులోని సిపిఎం స్తూపం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో పంచాయతి, భవన నిర్మాణ కార్మికులు జెండాను ఎగురవేశారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు టి.హనుమంతరావు మాట్లాడారు. ఆర్.వెంకటేశ్వర్లు, హుస్సేన్ పాల్గొన్నారు. **కారంపూడి** శ్రీచక్ర సిమెంట్ ఫ్యాక్టరీలో మే డే వేడుకలు ఘనంగా జరిగాయి. డీజీఎం కెవిఆర్ మూర్తి, ఏజీఎం పి.బాలమురళీకృష్ణ మాట్లాడారు. సంస్థ సలహాదారు రాజేంద్రప్రసాద్, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ బి.సత్యలింగ మూర్తి, కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు. **బెల్లంకొండలో** జెండాను సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ పుల్లారావు ఆవిష్కరించారు. టి.సైదయ్య, కె.దుర్గారావు, లింగారావు పాల్గొన్నారు. **ముప్పాళ్ల** మండలంలోని మాదల, నార్నెపాడులో ఎర్రజెండాలను సిపిఎం మండల కార్యదర్శి జి.బాలకృష్ణ ఆవిష్కరించి మాట్లాడారు. కె.సాంబశివరావు, టి.అమరలింగేశ్వరరావు, పి.సైదాఖాన్, జి.జాలయ్య, ఎన్.సాంబశివరావు, ఎం.వెంకటరెడ్డి, కె.ప్రభాకర్, కె.నాగేశ్వరరావు, ఐ.లింగయ్య పాల్గొన్నారు. **నూజెండ్లలో** సిఐటియు జెండాను ఆవిష్కరిం చగా సిఐటియు మండల అధ్యక్షులు జి.సీతారామయ్య కార్యదర్శి టి.సలోమి, రైతు సంఘం మండల అధ్యక్షులు వై.సత్యనారాయణ, నాయకులు టి.ఆశీర్వాదం, జి.పద్మ పాల్గొన్నారు. **యడ్లపాడు** పిఆర్ విజ్ఞాన కేంద్రం వద్ద ఎర్రజెందాను సిపిఎం నాయకులు ఎం.సాంబశివరావు ఆవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయం సెంటర్‌లో సిఐటియు జెందాను భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఆర్.ఆంజనేయులు ఎగురవేశారు. వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.రోశయ్య, సిఐటియు మండల అధ్యక్షులు కె.వెంకట్రావు, అల్లాభక్షు, సిపిఎం సీనియర్ నాయకులు ఎన్.కాళిదాసు, పి.సుబ్బారావు, జి.హరిబాబు, ఎ.సుబ్బారావు, జె.శంకరరావు పాల్గొన్నారు. **నాదెండ్ల** పిహెచ్‌సి సెంటర్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో జెండాను డి.రత్నకుమారి ఆవిష్కరించారు. కె.రోశయ్య, పి.శ్రీనివాసరావు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. **వినుకొండ** పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఎర్ర జెండాలను ఆవిష్కరించారు. సిపిఎం కార్యాలయం వద్ద ఆ పార్టీ పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. డాల్‌మిల్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే నిర్వహించారు. సుందరయ్య నగర్‌లో జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఎఐటియుసి ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించగా ఎన్‌డిఎ కూటమి తరుపున టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జీవీ ఆంజనేయులు పాల్గొని మాట్లాడారు. **క్రోసూరు**లోని ఆమంచి భవన్ రోడ్డులో జెండాను సి.ఐటియు మండల అధ్యక్షులు యు.మురళి ఆవిష్కరించారు. టి.హనుమంతరావు, రమేష్, పాప, ముస్తఫా, వెంకయ్య, మహబూబ్ సుభాని పాల్గొన్నారు. యర్రబాలెంలో జెండాను భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బి.కొండలరావు ఆవిష్కరించారు. వి.సుబ్బారావు, పి.రాజు, బి.సుబ్బయ్య, యేసోబు, రాంబాబు, కృష్ణ నాయక్, ఎస్.సదాశివరావు, హనుమంతరావు, కృష్ణ పాల్గొన్నారు.























వాడవాడలా అరుణ పతాక రెపరెపలు

ప్రజాశక్తి-గుంటూరు : ప్రపంచ కార్మిక దినం 'మేడే' స్ఫూర్తితో దేశంలోని మతోన్మాద, కార్మిక వ్యతిరేక బిజెపిని ఓడించేందుకు సిద్ధం కావాలని సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు పిలుపునిచ్చారు. బుధవారం బ్రాడిపేటలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఎర్రజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ 1886లో పెట్టుబడిదారీ దేశమైన అమెరికాలోని చికాగో నగరంలో కార్మికవర్గ పోరాటాలకు గుర్తుగా ఎర్రజెండా ఏర్పడినదన్నారు. నాటి నుండి నేటి వరకు కార్మికవర్గం తమ హక్కుల సాధన కోసం ఉద్యమాలు చేస్తూ అనేక హక్కులను సాధించుకున్నారని, కానీ నేడు కేంద్రంలో అధికారంలో వున్న బిజెపి కార్మిక చట్టాలను కాలరాస్తూ కార్పోరేట్ సంస్థలకు అనుకూలమైన మార్పులు చేస్తుందన్నారు. ప్రజలు ఐక్యం కాకుండా ఉంచేందుకు కుల, మత, ప్రాంతీయ తత్వాలను రెచ్చగొడుతుందన్నారు. బిజెపి కుట్రలను గుర్తించి కార్మికులు, ప్రజలు ఆ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. తొలుత ఆఫీసు ప్రాంగణంలోని మరో పతాకాన్ని ఎమ్.ఎ చిష్టీ, వెంకట్రావులు ఆవిష్కరించారు.కార్యక్రమంలో సిపియం నాయకులు వై.కష్ణకాంత్, సాంబశివరావు, కళ్యాణి, సుధీర్, కృష్ణ, శంకర్, నారాయణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తెనాలి :తెనాలిలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద గుర్రం జాషువా ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకల్లో ఎపిరైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి ప్రసంగించారు. తెనాలి సిపిఎం కార్యాలయంలో నాయకులు బాబు ప్రసాద్ ఆవిష్కరించారు.

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్ :కార్మికులు పోరాడే సాధించుకున్న కార్మిక చట్టాలను విచ్ఛిన్నం చేస్తున్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వాలను సాగనంపాలని, ఉమ్మడి గుంటూరు జిల్లా సిఐటియు నాయకులు ఏపూరి గోపాలరావు అన్నారు. ఎం.టి.ఎం.సి పరిధిలోని గుండిమడ గ్రామంలో మేడే కార్యక్రమం ఘనంగా జరిగింది. భవన నిర్మాణ కార్మిక సంఘం జెండాను సిఐటియు తాడేపల్లి మండల నాయకులు ఆరుమళ్ళ నాగిరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు పల్లె కృష్ణ, బత్తుల సంసోను, గుడివాడ సామ్యవాదం, భార్గవ్, మరియదాసు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడేకొండ : మండల కేంద్రమైన తాడికొండ, మోతడక గ్రామాలలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కంచిమాటి అజయ్ కుమార్ సిఐటియు మరియు సిపిఎం జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించి ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కాపాడుకో వాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కనగాల పూర్ణ చంద్రరావు, చింతల భాస్కరరావు, బాణావత్ భద్రయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం : ఫిరంగిపురంలో, అమినాబాద్‌లో గ్రామపంచాయతీ వర్కర్స్ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో, పొనుగుపాడులో ముఠా కార్మికుల ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. కార్యరకమంలో ఎస్ఎం వలి ప్రనసంగించారు.

ప్రజాశక్తి - పెదకాకాని: పెదకాకాని సెంటర్లో సిఐటియు పతకాన్ని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజీ ఆవిష్కరించి ప్రసంగించారు. సుందరయ్య కాలనీలో సిఐటియు పతాకాన్ని జి రాజా రమేష్. శంకర్ కంటి హాస్పిటల్ ఆటో స్టాండ్ వద్ద సిఐటియు పతాకాన్ని కే గోపి, ఆంకాలజీ క్యాన్సర్ హాస్పిటల్ వద్ద ఆటో స్టాండ్ వద్ద సిఐటియు పతాకాన్ని ఉల్లంగుల వెంకట్రావు, కొండలు యాకోబు ఆవిష్కరించి మాట్లాడారు.

ప్రజాశక్తి మంగళగిరి :ఎన్నో సంవత్సరాలుగా పోరాడి సాధించుకుందాం కార్మికుల హక్కులను రానున్న కాలంలో కార్మిక వర్గం సంఘటితంగా ఉండి కాపాడుకోవాలని సిఐటియు సీనియర్ నాయకులు జెవి రాఘవులు అన్నారు. మే డే సందర్భంగా మంగళగిరి పట్టణంలో సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జెండాలను 12 చోట్ల ఆవిష్కరించారు. సిపిఎం పథకాలను 5 చోట్ల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంగళగిరి పూల మార్కెట్ సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో రాఘవులు, సిపిఎం గుంటూరు జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు ఎస్ఎస్ చంగయ్య మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులు దోపిడి గురవుతున్నారని అన్నారు. దోపిడీ వర్గానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. బైక్ ర్యాలీ టిప్పర్ల బజార్ నుండి బయలుదేరి గౌతమ్ బుద్ధ రోడ్డు, మెయిన్ బజార్, మీదగా పూల మార్కెట్ సెంటర్ వరకు కొనసాగింది.


గుంటూరు సిపిఎం జిల్లా కార్యాలయంలో జెండా ఆవిష్కరణలో మాట్లాడుతున్న పాశం రామారావు


మంగళగిరిలో ర్యాలీ



కాజలో మాట్లాడుతున్న ఈమని అప్పారావు

కార్యక్రమంలో సిఐటియు నాయకులు వై కమలాకర్, వివిధ జవహర్లాల్, షేక్ జానీ భాష, కే ఏడుకొండలు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, నాయకులు ఎం చలపతిరావు, జై శివ భవన్ నారాయణ, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి మంగళగిరి రూరల్ : కాజలో మేడే జండాను సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో బి. కోటేశ్వరి, నిర్మల తదితరులు పాల్గొన్నారు. ఎర్రబాలెంలో సీఐటీయూ పతాకాన్ని రవి ఆవిష్కరించారు. సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం రవి ఎర్రబాలెం ఇండస్ట్రియల్ ఏరియా వద్ద ఉన్న సిఐటియు పతాకాన్ని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ రాజధాని ప్రాంత కార్యదర్శి తోకల బాబు ఆవిష్కరించారు. ఆత్మకూరులో శ్రీ నిమ్మగడ్డ రామ్మోహన రావు నగర్ లో వ్యవసాయ కార్మిక సంఘం మంగళగిరి మండల అధ్యక్షుడు గడ్డం అజయ్ కుమార్ సిఐటియు పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు వుద్దంటి దుర్గా రావు, చిట్టేల జనార్ధనరావు, బిట్రా రాంబాబు, పూర్ణిమ, హేమలత, శివమ్మ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. చిన్న కాకాని గ్రామంలో మేడే ఆవిష్కరణలో నాయకులు ఈమని అప్పారావు, కాకుమాను నాగేశ్వరరావు, వి పూర్ణయ్య పాల్గొన్నారు. నూతక్కిలో కార్మికసంఘాల ఆధ్వర్యంలో మేడే కార్యక్రమంలో నాయకులు కంచుమాటి అజయ్‌కుమార్, బి జానారెడ్డి, వి భారతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కొల్లిపర : కార్మిక వర్గం పోరాటంతోనే తమ హక్కులను సాధించుకోవటం జరుగుతుందని సిఐటియు జిల్లా నాయకులు మొలక శివ సాంబిరెడ్డి అన్నారు మేడే దినోత్సవం సందర్భంగా పంచాయతీ కార్యాలయం వద్ద యూనియన్ నాయకులు గోదాసుందర్రావు మే డేజెండా ఎగరవేశారు. కార్యక్రమంలో షేక్ జానీ భాష మల్లెల రమేష్ భక్తుల సుబ్బారావు గోదా దీనమ్మ మల్లోల వీర కుమారి మల్లేశ్వరి కొల్లిపరవీలయ్య ఏసుపాదం పాల్గొన్నారు.

ప్రజాశక్తి దుగ్గిరాల :ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే ను మండల కేంద్రం దుగ్గిరాలలో ఘనంగా నిర్వహించారు. రైలు పేటలోని బోస్ బొమ్మ సెంటర్ వద్ద ఉన్న రిక్షా స్టాండ్ వద్ద సిఐటియు జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో నాగుల నాయక్, ఎన్ యోగేశ్వరరావు, జి శ్రీనివాసరావు, శీను నాయక్ , నాగరాజు, లాలు నాయక్ గోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు. మంచికలపూడిలో జెండా ఆవిష్కరణలో పంచాయతీ కార్మిక సంఘం జిల్లా నాయకులు పి.శ్రీరాములు వై.స్టాలిన్ వై.బ్రహ్మేశ్వరరావువి.శేషగిరిపాల్గొన్నారు.

ప్రజాశక్తి-తుళ్లూరు :తుళ్లూరులో మదర్ థెరిస్సా ఆటో వర్కర్స్ యూనియన్ జెండా సెంటర్, సిఐటియు ఆఫీస్, విట్ కాలేజీల వద్ద సిఐటియు జెండా ఆవిష్కరణలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజ్ ప్రసంగించారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్ : మండలంలో పెదనందిపాడు, పాలపర్రు, వరగాని, నాగులపాడు తదితర చోట్ల సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలు చేశారు. పెదనందిపాడులో సిపిఎం మండల కార్యదర్శి డి ర మేష్ బాబు జెండా ఆవిష్కరించి ప్రసంగించారు. కార్యక్రమంలో నాయకులు ఫణిదపు భువనేశ్వరి, శివపార్వతి, మర్రి లక్ష్మి, కొత్త వెంకట శివరావు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అతి ఉత్సాహం

ఎలక్షన్ కమిషన్ అనుమతి ఇచ్చినప్పటికీ పోలీసులు అత్యుత్సాహంతో పెదనందిపాడు, వరగానిలో కార్మిక జెండాలను తీసివేయించారు. వీరి తీరును సిఐటియు, సిపిఎం నాయకులు తీవ్రంగా ఖండించారు.

ప్రజాశక్తి - మేడికొండూరు : మండలంలోని పేరేచర్ల నీకో ఆగ్రో ఆయిల్ ప్రొడక్ట్స్ కంపెనీలో మండల సిఐటియు కార్యదర్శి ఎస్ఎం భాష మేడే జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కంపెనీ యూనియన్ అధ్యక్షులు పి సుధాకర్ రెడ్డి, ముఠామేస్త్రి ఎన్ గోపి, జాన్ పీరా, ఆర్ శ్రీకాంత్, షేక్ మీరా సాహెబ్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు జె శంకర్రావు, కార్యదర్శి చీలి నాగేశ్వరరావు, మోహన్, రత్తయ్య, బాబురావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పొన్నూరు : పొన్నూరులో అంగన్వాడీ, మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే జండా ఆవిష్కరనలో సిఐటియు నాయకులు నిమ్మకూరు ర వే ం ష్ బా బ ు ప్రసంగించారు.


పొన్నూరులో


తుళ్లూరు


ఆత్మకూరులో


ఎర్రబాలెంలో


ఫిరంగిపురం


తాడేపల్లి రూరల్


పెదనందిపాడులో


తాడికొండలో


తెనాలిలో


మంగళగిరిలో


పెదకాకానిలో


మేడికొండూరులో


కొల్లిపరలో


దుగ్గిరాలలో


మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న పెండ్యాల మహేష్

రెంటపాళ్ళలో మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

మండలంలోని రెంటపాళ్ళలో మజ్జిగ చలివేంద్రాన్ని సిపిఎం మండల కార్యదర్శి పెండ్యాల మహేష్ బుధవారం ప్రారంభించారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రైతుసంఘం మండల అధ్యక్షులు బగ్గి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం ఈ చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి ఎం.నరసింహారావు, కౌలు రైతు సంఘం మండల అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



ఆశా కార్యకర్తలకు మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి- క్రోసూరు

వేసవి తాపం దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఎపిజిఇఎ) పల్నాడు జిల్లా కోసూరు తాలూకా యూనిట్ అధ్యక్షులు శిఖా శాంసన్ పర్యవేక్షణలో మండలం లోని ఆశా కార్యకర్తలకు,సిబ్బందికి బుధవారం మజ్జిగను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎపిజిఇఎ కార్యదర్శి బండి రత్తయ్య కార్యవర్గ బాధ్యులు శివుడు, అమర జ్యోతి, భూ లక్ష్మి, అనుపమ, కోటేశ్వరమ్మ, పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన పల్చూరి నరసింహారావు

ప్రజాశక్తి - మాచర్ల

అంకితభావంతో పని చేస్తూ ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన పల్చూరి నరసింహరావు సేవలను విద్యా వ్యవస్థ మరవదని ఆవోపా నేతలు జయవరపు ప్రసాద్, ఓరుగంటి చెన్నకేశవరావులు అన్నారు. సుదీర్ఘకాలం ఉపాధ్యాయ రంగంలో సేవలు అందించి రిటైర్డ్ అయిన పల్చూరి నరసింహా రావును ఆవోపా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.



మాదిగలను మోసం చేసిన జగన్: మందకృష్ణ

ప్రజాశక్తి - క్రోసూరు

పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరు మండలం కేంద్రం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెదకూరపాడు నియోజకవర్గ మాదిగల ఆత్మీయ సమా వేశం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ, నరసరావుపేట ఎంపి కూటమి అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, పెదకూరపాడు నియోజకవర్గ కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చిన బిజెపికి ఎమ్మార్పీఎస్ మద్దతులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిజెపి మిత్రపక్షమైన టిడిపి-జనసేనల కూటమికి ఎమ్మార్పీయస్ మద్దతు ఇచ్చినట్లు చెప్పారు. సిఎం జగన్.. మాదిగలపై వివక్ష చూపుతూ వారిని మోసం చేశారని, ఎస్సి కార్పోరేషన్ నిధులను దారి మళ్లించారని, అనంతరం శ్రీకృష్ణదేవరాయలు,భాష్యం ప్రవీణ్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మార్పీయస్ ఎపి రాష్ట్ర అధ్యక్షుడు రుద్రపోగు సురేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా అధ్యక్షులు అద్దంకి బాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి

జిల్లా ఎన్నికల అధికారి ఎల్.శివశంకర్



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సాధారణ ఎన్నికలలో ప్రతి ఓటరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి లోతేటి శివ శంకర్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధులకు హాజరయ్యే ప్రతి ఉద్యోగికి, అధికారులకు పోలీసు సిబ్బందికి, నాన్ గవర్నమెంట్ ఉద్యోగులు డ్రైవర్లు, క్లీనర్లు, కండక్టర్లు, వీడియోగ్రాఫర్లు, అందరికీ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటును వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు చెప్పారు. మే 5న పిఒ, ఎపిఒ,ఒపిఒలకు, 6న పోలీస్ సిబ్బందికి , 7న డ్రైవర్లు, క్లీనర్లు, వీడియోగ్రాఫర్లు, అత్యవసర సర్వీసు లలో పనిచేసే 33 శాఖలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులకు ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలట్ ఓటింగ్‌కు సదుపాయం కల్పించినట్లు చెప్పారు. ఈ నెల 5 నుండి 7 వరకు ఫెసిలిటేషన్ సెంటర్ల వద్ద ఉదయం 9.00 గంటల నుండి సాయంత్ర 5.00 గంటల వరకు ఫారం-12 ద్వారా దరఖాస్తు చేసుకున్న వారందరికీ పోస్టల్ బ్యాలట్ ఓటింగు సౌకర్యం కల్పించ నున్నట్లు చెప్పారు. పెదకూరపాడు నియోజకవర్గంలో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో, చిలకలూరిపేట మండలం గణప వరం జిల్లా పరిషత్ స్కూల్ లో, నరసరావుపేట ఎస్.ఎస్.ఎన్ కళాశాలలో, సత్తెనపల్లి జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్‌లో, వినుకొండ లయోలా స్కూల్, గురజాల ప్రభుత్వ జూనియర్ కళాశాల, మాచర్లలో జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ వద్ద పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ సౌకర్యం కల్పించినట్లు వివరించారు.



వైసిపి అభ్యర్థుల రోడ్ షో

ప్రజాశక్తి-చిలకలూరిపేట

తెలుగుదేశం పార్టీని నమ్మి ఓట్లేస్తే ప్రజలకు పంగ నామాలు పెట్టిన ప్రబుద్ధుడు చంద్రబాబు నాయుడు అని వైసిపి పార్లమెంట్ పోటీ అభ్యర్థి పి అనిల్‌కు మార్ యాదవ్ బుధవారం నాడు విమర్శించారు. స్థానిక పట్ట ణంలోని 12, 13 వార్డుల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ ఎన్నికల ప్ర చారం నిర్వహించారు. అనంతరం ఎన్నికల ప్రచార విజయరథంపై వార్డులోని అన్ని వీధుల్లోనూ రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచార వాహనంపై ఉండి ఆయా కూడళ్లలో ప్రసంగించారు. రాష్ట్రాన్ని అప్పులు ఊబిలో నెట్టి గద్దె దిగిన బాబు, తీరా పేదలకు అభ్యున్నతికి పథకాలు ఇస్తుంటే రాష్ట్రం మరో శ్రీలంక కానుందని ఎద్దేవా చేసిన చంద్రబాబు మాటల్ని రాష్ట్ర ప్రజలు ఎవరూ మర్చిపోలేదన్నారు. బాబూ మేనిఫెస్టో అసలు సాధ్యమయ్యే పరిస్థితులు ఉన్నాయా అంటూ ప్రశ్నించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, ఏఎంసీ మాజీ చైర్మన్లు తోట రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సిఎం జగన్ పర్యటన ఏర్పాట్లపై పరిశీలన

ప్రజాశక్తి - క్రోసూరు

ఈ నెల 3వ తేదీన మేమంతా సిద్ధం ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పెదకూరపాడు నియోజకవర్గంలో పర్య టించనున్నారు. 3వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు క్రోసూరులో భారీ బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఏర్పాట్లు పరిశీలించారు. హెలీప్యాడ్, సభా స్థలం, వాహనాల పార్కింగ్ అంశాలను పరిశీలించి తగు సూచనలు చేశారు.



'సున్నం వ్యాపారులను ఇబ్బంది పెట్టిన ఎమ్మెల్యే'

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

సున్నం వ్యాపారస్తులను ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అనేక ఇబ్బందులు పెట్టారని ఎన్‌డిఎ కూటమి తరుపున గురజాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు ఆరోపించారు. పట్టణంలోని సున్నం బట్టీలు వద్ద సున్నం వ్యాపారస్తులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 30 ఏళ్లుగా గురజాల నియోజకవర్గంలో రాజకీయం చేస్తున్నా, మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా తానెప్పుడూ వ్యాపారులను ఇబ్బంది పెట్టలేదన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే ప్రతి వ్యవస్థలో కలగజేసుకున్నారని, ఎఎంఆర్ సంస్థలు పేరుతో సున్నం వ్యాపారాన్ని కుదేలు చేశారని అన్నారు. ఏ వ్యాపారం చేయాలో కూడా వైసిపి వాళ్లే నిర్ణయిస్తున్నారని విమర్శించారు. సున్నపురాయి సీనరేజ్ ప్రస్తుతం 90 ఉందని కూటిమి అధికారంలోకి వచ్చాక తగ్గిస్తామని చెప్పారు. ఓపిఇఎంపి సైట్ ఓపెన్ చేసి సున్నం వ్యాపారస్తులకున్న సమస్యను తీరుస్తామన్నారు. సున్న పరిశ్రమకు ప్రత్యేకంగా స్థలం కేటాయించి ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు కృషి చేస్తామని చెప్పారు. పిడుగురాళ్ల బైపాస్ వద్ద రింగ్ సర్కిల్ ఏర్పాటు చేసి ప్రమాదాలను తగ్గిస్తామన్నారు.ఇదిలా ఉండగా కూటమి మేనిఫెస్టోపై స్థానిక టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్సీ ఇక్బాల్‌తో కలిసి శ్రీనివాసరావు విలేకర్లతో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఇక్బాల్ మాట్లాడుతూ మైనార్టీల విషయంలో కూటమిపై వైసిపి విష ప్రచారం చేస్తోందన్నారు.

ఏపీటీడీసీ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ గా శివారెడ్డి

ప్రజాశక్తి - విజయపురిసౌత్



ఏపీ టూరిజం ఎంప్లాయిస్ రాష్ట్ర జేఏసీ చైర్మన్ గా విజయపురిసౌత్ లోని లాంచీ స్టేషన్ మేనేజర్ ఏఎస్ శివారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే లాంచీ స్టేషన్ కు చెందిన ఉద్యోగి పులుసు వీరారెడ్డి జేఏసీ ప్రెసిడెంట్ గా ఎన్నికయ్యారు.ఏపీటీడీసీ ఎంప్లాయిస్ జేఏసీ లో విజయపురిసౌత్ కు చెందిన టూరిజం ఉద్యోగులకు కీలక పదవులు దక్కడంపై స్థానిక ఉద్యోగులు బుధవారం హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ ఏపీ టూరిజం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఏకగ్రీవంగా ఎన్నికైన శివారెడ్డి, పులుసు వీరా రెడ్డి లను ఉద్యోగులు అభినందించారు.



'కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకూ పథకాలు'

ప్రజాశక్తి - చిలకలూరిపేట : ప్రజా ప్రభుత్వం రాగానే రాష్ట్రంలోని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది అందరికీ తిరిగి ప్రభుత్వ పథకాలు అందిస్తామని టిడిపి-జనసేన-బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో నర్సులు, కాంపౌండర్ల అసోసియేషన్ ఆత్మీయ సమా వేశం బుధవారం నిర్వహించారు. రాష్ట్ర నర్సులు, కాం పౌండర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా పుల్లా రావు, లావురత్తయ్య పాల్గొన్నారు. పుల్లా రావు మాట్లాడుతూ నియోజకవర్గం పరిధి లోని నర్సులు, కాంపౌండర్లకు రెండు సెంట్ల స్థలంతో పాటు ఇళ్లు నిర్మించి ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేస్తా మన్నారు. బీమా, ఉద్యోగ భద్రత మొదలైన డిమాండ్లను పరిష్కరిస్తామన్నారు.

టిడిపిలో చేరికలు

స్థానిక పట్టణంలోని 27వ వార్డుకి చెందిన యువ జన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దు మాల ప్రసన్నాంజనేయులు తన అనుచరులతో మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సమక్షంలో తె లుగుదేశం పార్టీలో చేరారు.

వినుకొండను మద్యంలో ముంచిన ఎమ్మెలే

ప్రజాశక్తి - వినుకొండ: మంచినీళ్లు ఇప్పించమని ప్రజలు మొత్తుకుంటుంటే నియోజవర్గాన్ని మద్యంలో ముంచి దోచుకుంటున్న దొంగ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు అని కూటమి తరపున వినుకొండ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న జీవీ ఆంజనేయులు విమర్శించారు.బుధవారం బొల్లాపల్లి మండలం మేళ్లవాగు, గండిగునుముల నుంచి 25 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశంలో చేరాయి. అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ ఐదేళ్లుగా గుక్కెడు తాగు నీరు లేక బొల్లాపల్లి ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు..

భవన నిర్మాణ కార్మికులను మోసం చేసిన ప్రభుత్వం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్ : భవన నిర్మాణ కార్మికులను వైసిపి ప్రభుత్వం మోసం చేసిందని టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి కాకతీయ కళ్యాణ మంటపంలో భవన నిర్మాణ కార్మికులతో ఆయన ఆత్మీయ సమావేశం బుధవారం



నిర్వహించారు. కన్నా మాట్లాడుతూ కూటమి అధి కారం లోకి రాగానే భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరి ష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. అనంతరం భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అవ్వారు ప్రసాదరావు మాట్లాడారు.

పలు గ్రామాల్లో కన్నా ప్రచారం

ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే చంద్రన్న పాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని ఎన్‌డిఎ కూటమి తరుపున సత్తెనపల్లి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని కొమెరపూడి, కంకణాలపల్లి గ్రామాల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఎమ్మెల్యే తనను, ఎంపీగా లావు శ్రీకృష్ణదేవరాయులును గెలిపించాలని కోరారు.



సంక్షేమం అందించే మేనిఫెస్టో: జూలకంటి

ప్రజాశక్తి - మాచర్ల : అన్ని వర్గాల అభ్యున్నతికి, సంక్షేమానికి పెద్దపీట వేసిన మేనిఫెస్టోను అమలు చేసే సత్తా చంద్రబాబుకు ఉందని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. కూటమి మేనిఫెస్టోపై పైవిధంగా ఆయన స్పందించారు.

ప్రజాశక్తి- విజయపురిసౌత్: మాచర్ల మండలం ద్వారాకపురి, రేగులవరంతండా, లాచ్చంబాయి తండా, అచ్చమ్మకుంట గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో జూలకంటి బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

కార్మిక చట్టాలపై అవగాహన ఉండాలి


మాట్లాడుతున్న సివిల్ జడ్జి రాజశేఖర్

ప్రజాశక్తి-తెనాలి

కార్మికులకు ఉపకరించే చట్టాలపై వారు అవగాహన ఉండాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి.రాజశేఖర్ అన్నారు. మే డే సందర్భంగా 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి, మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ డి శ్రీనివాసులు ఆదేశాల మేరకు బుధవారం స్థానిక చినరావూరు సత్యనారాయణ లేక్ పార్క్ లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. రాజశేఖర్ మాట్లాడుతూ చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు న్యాయ విజ్ఞాన సదస్సులు ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా కార్మిక చట్టాలను వివరించారు. నిబంధనల మేరకు ఉచిత న్యాయ సహాయం అందించడంలో న్యాయ సేవాధికార సంస్థలు పనిచేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనూష, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.ప్రభాకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎ. రామ చంద్రరావు, పారిశుధ్య కార్మికులు, వన్ టౌన్ పోలీసులు, పిఎల్‌వివై అనిల్ కుమార్, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది షేక్ మహబూబ్, విజయ్ పాల్గొన్నారు.

తెలుగు నాడు ట్రేడ్ యూనియన మే డే వేడుకలు


తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ పతాకాకావిష్కరణలో మనోహర్

ప్రజాశక్తి-తెనాలి

తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక గంగానమ్మపేట గంగానమ్మ గుడి వద్ద మేడే వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ ట్రేడ్ యూనియన్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉండాలని, సమిష్టి పోరాటాల ద్వారానే హక్కులను సాధించుకోగలమని అన్నారు. కార్యక్రమంలో తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ నాయకులు టి హరి ప్రసాద్, కన్నెగంటి మురళీకష్ణ, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సతీమణి శ్రీరత్న, జెట్టి రేణుక, కౌన్సిలర్ బ్రహ్మేశ్వర రవు, పెండేల సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- పొన్నూరు

శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన పోరాట ఫలితమే మేడే అని పౌర హక్కుల సంఘం నాయకుడు డాక్టర్ టి రాజారావు అన్నారు . మే డే దినోత్సవాన్ని పురస్కరించుకొని జిబిసి రోడ్డులోని మేడే జండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎపిసిఎల్సి జిల్లా అధ్యక్షులు నరసింహారావు మాస్టారు, నాయకులు తోడేటి శ్రీనివాసరావు, ప్రముఖ అంబేద్కర్ రిస్ట్ నక్కల ప్రసాదు, సిపిఐ ఎంఎల్ కార్యదర్శి కోగంటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి అభ్యర్థుల ప్రచారం



ప్రజాశక్తి-మంగళగిరి

నాలుగో వార్డులో వైసిపి మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి లావణ్య బుధవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, వైసిపి నాయకులు గంజి చిరంజీవి, టి శ్రీనివాసరావు, ఎం.సత్యం పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కొల్లిపర

నవరత్నాల పేరుతో పేద ప్రజల అభివృద్ధికి బాటలు వేసిన వైఎస్ జగన్‌ని మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలంటే ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ కొడుకు అన్నాబత్తుని అఖిల గణేష్ అన్నారు. కొల్లిపర శివారు కొత్త బొమ్మువాని పాలెంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని ఇప్పటంలో నియోజకవర్గ జేసిఎస్ కన్వీనర్ మున్నంగి వివేకానంద రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసిపి గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కిలారి వెంకటరోశయ్యను ,మంగళగిరి అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మురుగుడు లావణ్యను గెలిపించాలని కోరారు.

కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులను గెలిపించుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.నరసింహారావు

ప్రజాశక్తి-మంగళగిరి

ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో శాసనసభ, పార్లమెంట్ స్థానాలకు పోటీ చేస్తున్న కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులను గెలిపించుకోవడానికి కార్మిక వర్గం కృషి చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్.నరసింహారావు పిలుపు నిచ్చారు. బుధవారం మంగళగిరి సిఐటియు కార్యాలయంలో భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి టి.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. నరసింహారావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇసుక లేకపోవడం కారణంగా 30 లక్షల మంది కార్మికులు పని లేక ఉపాధి కోల్పోయారని విమర్శించారు. అవినీతిపరుల పని పడతానని చెప్పి ఈ ఐదేళ్లలో ఎవరిని అరెస్ట్ చేయలేదని అన్నారు. ఇసుక లేకపోవడం వలన కార్మిక వర్గం అనేక ఇబ్బందులు పడిందని విమర్శించారు. కార్మిక వర్గానికి నిరంతరం అండగా ఉండే సిపిఎం అభ్యర్థి జొన్న శివశంకరరావును మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి ఎన్నుకోవాలని కోరారు. గుంటూరు పార్లమెంట్ స్థానానికి జంగాల అజయ్ కుమార్‌కు ఓటేసి గెలిపించాలని కోరారు. చట్ట సభలలో కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధుల సంఖ్య పెరిగితే కార్మిక వర్గం సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. సమావేశంలో భవన్ నిర్మాణరంగం కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి డి.లక్ష్మీనారాయణ, సిఐటియు నాయకులు ఎస్ ఎస్ చంగయ్య, వై.కమలాకర్, భావన నిర్మాణ రంగ కార్మిక సంఘం నాయకులు షేక్ జానీ బాషా, ఎన్ వెంకయ్య, ఎం శివారెడ్డి, నారయ్య, ఎం.వెంకటేశ్వర్లు, ఏ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఖర్చుల రిజిస్టర్ తనిఖీ చేయించుకోవాలి

రిటర్నింగ్ అధికారి లక్ష్మి కుమారి

ప్రజాశక్తి -పొన్నూరు

పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గం లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ప్రతి ఒక్కరూ వారి ఎన్నికల ఖర్చులను రిజిష్టరులో నమోదు చేయాలని రిటర్నింగ్ అధికారి, పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి లక్ష్మి కుమారి బుధవారం తెలిపారు. అలా నమోదు చేసిన ఖర్చుల రిజిష్టరు, బిల్లులను మే 3, 7, 12 వ తేదీలలో ఎన్నికల వ్యయ పరిశీలకుల తనిఖీకి హాజరు కావాలని కూడా అందరు అభ్యర్థులకు లిఖిత పూర్వకంగా తెలిపారు. అభ్యర్థులు ఆయా తేదీలలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు తప్పకుండా అభ్యర్థి కానీ, అతని తరుపు ఏజెంట్ ద్వారా కానీ ఎన్నికల ఖర్చుల, రిజిష్టరును వ్యయ పరిశీలకునితో తనిఖీ చేయించుకోవాలన్నారు. అలా జరగని పక్షములో 1951 ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్10 (ఎ) ప్రకారం అనర్హతకు గురవుతారని ఆమె తెలియజేశారు. ఆమెతోపాటు ఏఆర్ఓ సూర్యనారాయణ సింగ్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఐటీ కంపెనీని సందర్శించిన నారా బ్రాహ్మణి

ప్రజాశక్తి-మంగళగిరి

కష్టపడే తత్వం, పట్టదలతో సాధించడం వంటి లక్షణాలు మహిళలను సమాజంలో ప్రత్యేకంగా నిలుపుతాయని నారా బ్రాహ్మణి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం స్థానిక ఆటోనగర్‌లోని పై కేర్ డేటా సెంటర్ ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా నారా బ్రాహ్మణి మాట్లాడుతూ సరైన ప్రోత్సాహం ఇవ్వాలే కానీ మహిళలు అద్భుతాలు సృష్టిస్తారని అన్నారు. తాను హెరిటేజ్ ఫుడ్స్, బసవతారకం క్యాన్సర్ హాస్పటల్, ఎన్టీఆర్ ట్రస్ట్ నిర్వహణలో భాగస్వామిని అయ్యానంటే అందుకు తన భర్త నారా లోకేష్ , తన అత్తమామల సహకారమే కారణమని అన్నారు. యువత జాగ్రత్తగా ఆలోచించి ఓటేయాలని. అభివృద్ధికి పట్టం కట్టాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రంలో నిరుద్యోగం అనే మాటే వినబడదని అన్నారు. ఈ సందర్భంగా పై కేర్ కంపెనీ చైర్మన్ శ్రీమన్నారాయణ మాట్లాడారు.



కొల్లిపరలో కూటమి నాయకుల ప్రచారం

ప్రజాశక్తి - కొల్లిపర

అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరూ టిడిపి-జనసేన-బిజెపి ఉమ్మడి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని జనసేన మండల నాయకులు భీమవరపు కిషోర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రం మైన కొల్లిపరలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు బి.వేణుగోపాల్‌రెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు బి.చిన్న కోటిరెడ్డి, జి.గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు

సూపర్ సిక్స్ పథకాలపై విస్తృత ప్రచారం

ప్రజాశక్తి- పొన్నూరు

చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ 6 సంక్షేమ పథకాలతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని టిడిపి అభ్యర్థి నరేంద్ర కుమార్ సతీమణి జ్యోతిర్మయి విస్తత ఎన్నికల ప్రచారం చేశారు. బుధవారం సాయంత్రం స్వగ్రామమైన చింతలపూడి గ్రామంలో టిడిపి, జనసేన, బిజెపి మహిళ పార్టీ నేతలతో కలిసి ఇంటింటికి తిరిగి జ్యోతిర్మయి ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి పొన్నూరు నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్, గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ ను గెలిపించాలని కోరారు. రాష్ట్రం ఇక్కడ గ్రామం అభివద్ధి చెందాలంటే ఒక తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అని చింతలపూడిలో గడప గడప తిరుగుతూ ఉమ్మడి మేనిఫెస్టో గురించి ప్రజలకు జ్యోతిర్మయి వివరించారు.

నాయకులే ప్రజల వద్దకు వెళ్లాలి



ప్రజాశక్తి-మంగళగిరి

ప్రజలు వారి సమస్యలను చెప్పు కునేందుకు నాయకులు దగ్గరికి వెళ్ల కుండా నాయకులే ప్రజల వద్దకు వెళ్లాలనే సంకల్పంతో తాము వెళుతున్నట్లు ఎఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎఆర్ఎస్ పార్టీ నుండి మంగళగిరిలో బుధ వారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రత్యేకించి మహిళలకు స్వయం ఉపాధి కోసం వడ్డీ లేని రుణాలు ఇవ్వడం, వ్యాపారవేత్తలుగా ఎదగటం వలన వారంతా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని జెకెఆర్ ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఓటర్లను కలిసిన ఆయన తమ మేనిఫెస్టోను పంపిణీ చేశారు.


సమావేశంలో మాట్లాడుతున్న రవీంద్రరావు, సుబ్రహ్మణ్యం

ఆర్టీసీ పెన్షనర్స్ హక్కుల కోసం పోరాడాలి

ప్రజాశక్తి-తెనాలి

పెన్షన్ బిక్ష కాదని, హక్కని దాన్ని నిలబెట్టుకున్నందుకు పోరాటానికి సిద్ధం కావాలని ఆర్టీసీ పెన్షనర్స్ సంఘం రాష్ట్ర నాయకులు జి.రవీంద్రరావు అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్దగల ఎస్డబ్ల్యుఎఫ్ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. జిల్లా నాయకులు కన్నెగంటి శంకరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రవీంద్రరావు మాట్లాడుతూ ఆర్టీసీ పెన్షనర్ల సమస్యలను వివరించారు. వాటిని సాధించుకునేందుకు సంఘటితం కావాలని అన్నారు. సమావేశంలో సంఘం రాష్ట్ర నాయకులు ఎస్ సుబ్రహ్మణ్యం, వి.ఆదినారాయణ, కె.భాస్కర్ చంద్ పాల్గొన్నారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



ప్రజాశక్తి-తెనాలి

ప్రజల వేసవి దాహార్తిని తీర్చేందుకు స్థానిక చినరావూరు రావి చెట్టు సెంటర్లో బుధవారం మజ్జిగ చలి వేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎం.మహేష్, ఎం.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన తండ్రి చంద్రయ్య జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎ.సాయి, టి.సాంబశివరావు, కె గోపి, ఎన్ నరశింహరావు పాల్గొన్నారు.

కెఎల్‌యు అధ్యాపకులకు అవార్డులు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో అద్యాపకులుగా పని చేస్తున్న నలుగురు మహిళా అద్యాపకులకు ఇన్ స్పైరింగ్ ఉమెన్ అవార్డులను ఫోర్త్ స్క్రీన్ ఎడ్యుకేషన్ అనే సంస్థ అందజేసినట్లు స్టూడెంట్స్ అఫైర్స్ అసోసియేట్ డీన్ డాక్టర్ కె.రూత్ రమ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ రూత్ రమ్య, ఐక్యు ఎసి అసోసియేట్ డీన్ డాక్టర్ పి.లక్ష్మిప్రసన్న, సిఎస్ఇ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.విద్యుల్లత, సిఎస్ఇ ప్రొఫెసర్ డాక్టర్ సాగర్ ఇమాంబిలకు పరిశోధనలు, అకడమిక్ రంగాల్లో కృషికి గాను వారికి ఈ అవార్డులు అభించినటు తెలిపారు.అవార్డులు వచ్చిన అధ్యాపకులకు అభినందనలు తెలిపారు.


విజేతలకు బహుమతుల అందజేస్తున్న చిత్రం

ముగిసిన క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి-దుగ్గిరాల: నెల రోజుల క్రితం మండల కేంద్రం దుగ్గిరాలలో ప్రారంభించిన దుగ్గిరాల ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు బుధవారం ముగిశాయి. వివిధ ప్రాంతాల నుండి 35 టీంలు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. స్థానిక స్కూల్ ఫ్రెండ్స్ టీం విజేతగా నిలిచింది. విన్నర్స్ కు ట్రోఫీతో పాటు రూ.30 వేలు నగదు బహుమతి, రన్నర్స్ ఫ్రెండ్స్ ఎలెవెన్ టీంకు రూ.20 వేలు మూడో స్థానంలో నిలిచిన టీంకు పదివేల రూపాయలు నగదు బహుమతులను అందజేశారు. ఈ టిడిపి వాణిజ్య విభాగ కార్యదర్శి గూడూరు వెంకటరావు మాట్లాడుతూ గ్రామం మొత్తం ఒక టీం గా ఏర్పడి రాష్ట్ర స్థాయిలో జట్టుగా ఎదగాలని అన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థ దోస్త్ అధ్యక్షులు ఎం. గాంధీ, కె. రవీంద్ర , ప్రసాద్, బాబు తదితరులు పాల్గొన్నారు.



జొన్నా శివశంకరరావుకు ఓటేయాలని మంగళగిరి మండలం ఆత్మకూరులో పచారం చేస్తున్న మొసలి పకీరయ్య

కమ్యూనిస్టులను గెలిపించాలని విస్తృత ప్రచారం



మంగళగిరి రూరల్ మండలంలో





మంగళగిరిలో

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఇండియా బ్లాక్ బలపరిచిన సిపిఎం సిపిఐ అభ్యర్థులు జొన్న శివశంకర్, జంగాల అజయ్ కుమార్ లను గెలిపించాలని కోరుతూ ఆత్మకూరు గ్రామంలో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం ప్రారంభించిన ముసలి పకీరయ్య బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సిపిఎం సిపిఐ కార్యదర్శులు వుద్దంటి దుర్గారావు, పంతగాని మరీయదాసు, గడ్డం అజయ్ కుమార్ చిట్టేల జనార్దన్, దేపూరు పద్మనాభ శర్మ,చిట్టేల సీతారామాంజనేయులు,బిట్ర రాంబాబు,చిట్టేల గిరిధర్ రావు, ఆనందం బాబ్జి, మహిళా సంఘం నాయకురాలు సంధ్య,లక్ష్మి, శకుంతల పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

ఇండియా బ్లాక్ వేదిక తరపున మంగళగిరి నియోజకవర్గం నుండి సిపిఎం అభ్యర్థి జొన్న శివ శంకర్రావు, గుంటూరు పార్లమెంట్ సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం సాయంత్రం మంగళ గిరి పట్టణంలోని నాలుగో వార్డుల్లో ఇంటింటికి తిరిగి ప్రచారాన్ని నిర్వహించారు. అసెంబ్లీకి సుత్తి కొడవలి నక్షత్రం, పార్లమెంటుకు కంకి కొడాలి గుర్తులకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్, సిపిఐ నాయకులు చిన్ని సత్యనారాయణ, బి శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు బి స్వామినాథ్, కే ఏడుకొండలు, ఈ కాటమరాజు, జి విజయలక్ష్మి, ఎస్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి : ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం మంగళగిరి నియోజకవర్గ అభ్యర్థి జొన్నా శివశంకరరావు, గుంటూరు పార్లమెంట్ సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ పెనుమాక గ్రామంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమికి నాయకత్వం వహిస్తున్న బిజెపి వల్ల ప్రజాస్వామ్యానికి తీవ్రముప్పు వాటిల్లుతుందని అన్నారు. పచ్చి మతోన్మాద, నియంతత్వ పోకడలతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న మోడీకి వ్యతిరేకంగా దేశ ప్రజలంతా గళం విప్పుతుంటే, రాష్ట్రంలోని టిడిపి, జనసేన, వైసిపి పార్టీలు మోడీకి ఎందుకు మోకరిల్లుతున్నాయో ప్రజలకు స్పష్టం చేయాలని అన్నారు. దేశంలో మతసామరస్యం ఉండాలన్నా, రోజు రోజుకి అడ్డగోలుగా పెరుగుతున్న ధరలు తగ్గాలన్నా, యువతకు ఉపాధి దొరకాలన్నా, రైతులకు, కార్మికులకు ఉరి తాళ్లుగా మారిన బిజెపి తెచ్చిన నల్ల చట్టాలు పోవాలన్నా కేంద్రంలోని ఎన్డీఏ భాగస్వామ్య ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాల్సిందేనని అన్నారు. ఇండియా వేదిక భాగస్వామ్య పార్టీలను గెలిపించడం ద్వారానే దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, రాజ్యాంగం రక్షించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ నాయకులు ఎస్కె ఎర్రపీరు, షేక్ గాని, ఎస్కె ఖాదర్ బాబా, సిపిఐ నాయకులు సాంబి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించండి

నేడు మంగళగిరిలో రోడ్ షో



మాట్లాడుతున్న జంగాల అజయ్‌కుమార్

ప్రజాశక్తి - మంగళగిరి : ఇండియా వేదిక తరపున గుంటూరు పార్లమెంట్ సిపిఐ అభ్యర్థిగా అజయ్ కుమార్, మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి జొన్న శివశంకర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సాయంత్రం మంగళగిరిలో జరిగే రోడ్ షో బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. బుధవారం మంగళగిరి సిపిఐ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ గురువారం జరిగే రోడ్ షో బహిరంగ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ, సిపిఐ సిపిఎం రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారన్నారు. భారత రాజ్యాంగానికి పెను ప్రమాదంగా మారిన కేంద్రంలోని ఎన్డీఏ కూటమి అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఇండియా కూటమి నుండి గుంటూరు పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న జంగాల అజయ్ కుమార్ ఓటర్లకు పిలుపునిచ్చారు. ముస్లిం మైనార్టీలు , క్రైస్తవులపై దౌర్జన్యాలు , దాడులు చేస్తూ హిందువుల ఓట్లతో గద్దె నెక్కుదామని చేస్తున్న అక్రమ ప్రయత్నాలను జరగబోయే ఎన్నికల్లో అడ్డుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాన్ని దోసుకు తింటూ అప్పులు పాలు తీసిన వైసిపి, టిడిపి, జనసేన బిజెపి పార్టీల అభ్యర్థులను ఓడించాలన్నారు సమావేశంలో నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, నియోజవర్గ నాయకులు జాలాది జాన్ బాబు, వై వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కోల్డ్ స్టోరోజ్ యూనియన్ ఆధ్వర్యంలో మేడేలో పాల్గొన్న కె నళినీకాంత్



యుటిఎఫ్ జిల్లా కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

హక్కుల రక్షణకు మేడే స్ఫూర్తి

వాడవాడలా ఎర్రజెండా ఆవిష్కరణలు



మాట్లాడుతున్న ముత్యాలరావు



మాట్లాడుతున్న శ్రీనివాస్



ఎల్ఐసి కార్యాలయం వద్ద..

ప్రజాశక్తి-గుంటూరు

మేడే సందర్భంగా గుంటూరు నగరంలో సిఐటియు ఆధ్వర్యంలో గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో అలాగే ఇతర ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల కార్యాలయాల వద్ద జెండా ఆవిష్కరణలు జరిగాయి. మేడే స్ఫూర్తిని కొనసాగిస్తూ, కార్మిక హక్కుల పరిరక్షణకు బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు.

యుటిఎఫ్ కార్యాలయంలో.. : స్థానిక బ్రాడీపేటలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో మేడే సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ యం.హనుమంతరావు పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యవక్తగా ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పాల్గొని ప్రసంగించారు. కార్మికులలో వర్గచైతన్యం పెరగాలని, కార్మికుల మధ్య ఐక్యత అవసరం అన్నారు. రాజ్యాంగ వ్యతిరేక శక్తులను ఓడించటమే ధ్యేయంగా శ్రామికవర్గం పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, యం.కళాధర్ నాయకులు జి.వెంకటేశ్వర్లు, ఏఎల్ శివపార్వతి, తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు తూర్పు కమిటీ ఆధ్వర్యంలో...: స్థానిక ప్రగతి నగర్, ఆటోనగర్‌లోని అల్యూమినియం కార్మికుల యూనియన్, సివిల్ సప్లైస్ దిగుమతి ముఠా, బిఆర్ స్టేడియం వద్ద ఆటో యూనియన్, ఉల్లిపాయల ముఠా, టింబర్ ముఠా, సంజీవయ్య నగర్‌లోని భవన నిర్మాణ కార్మికుల సంఘం జెండాలను సిఐటియు నగర తూర్పు ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు ఆవిష్కరించారు. పరమాయకుంట, అంబేద్కర్ నగర్, రామిరెడ్డితోట, వెంకటాద్రిపేటలో పతాకావిష్కరణ కార్యక్రమాల్లో గుంటూరు నగర తూర్పు కమిటీ సిఐటియు అధ్యక్షులు టి.రాధ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు నక్కా మస్తాన్‌రావు, ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగి బి.కృష్ణమూర్తి జెండాలను ఆవిష్కరించారు. పాతగుంటూరులోని సిఐటియు కార్యాలయంలో జెండాను సిపియం స్థానిక శాఖ కార్యదర్శి కార్తీక్, పాతగుంటూరు మెయిన్‌రోడ్డు సుందరయ్య నగర్ గ్రంథాలయం వద్ద జెండాను సీనియర్ నాయకులు కానాల గంగాధరరావు, సుద్దపల్లి డొంక సెంటర్‌లో సిఐటియు జెండాను సిఐటియు తూర్పు నగర కమిటీ కోశాధికారి టి.శ్రీనివాస్ ఆవిష్కరించారు.

ఎల్ఐసి కార్యాలయంలో...: స్థానిక అరండల్‌పేట ఎల్ఐసి కార్యాలయం వద్ద జరిగిన మేడే కార్యక్రమంలో ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ పతాకాన్ని యూనియన్ అధ్యక్షులు జె.రాజేంద్రప్రసాద్ ఆవిష్కరించి ప్రసంగించారు. కార్యక్రమంలో అసోసియేషన్ మచిలీపట్నం డివిజన్ సంయుక్త కార్యదర్శి వి.వి.కె.సురేష్, ఎ.శివయ్య, వి.కృష్ణంరాజు పాల్గొన్నారు.

కోల్డ్ స్టోరోజ్ యూనియన్ ఆధ్వర్యంలో...: స్థానిక బైపాస్ వద్ద కోల్డ్ స్టోరేజి వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా పతాకావిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు కె.నళినీకాంత్, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విష్ణు, గోవిందు, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు పశ్చిమ కమిటీ ఆధ్వర్యంలో...: సిఐటియు గుంటూరు పశ్చిమ నగర కమిటీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మిక సంఘం, మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఆటో వర్కర్స్ యూనియన్, అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్స్ యూనియన్, ఆచార్య ఎన్‌జి రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు పతాకాలు ఆవిష్కరించారు. గుజ్జనగుండ్లలోని సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన సభలో సిఐటియు నగర ఉపాధ్యక్షులు కె.నళినీకాంత్ మాట్లాడుతూ త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్పొరేట్లకు అనుకూలంగా 4 లేబర్ కోడ్స్ తెచ్చిన బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో సిఐటియు సీనియర్ నాయకులు కాపు శ్రీనివాస్, అవాజ్ రాష్ట్ర కార్యదర్శి చిష్టీ, సిఐటియు నాయకులు బి.సత్యనారాయణ, బి.ముత్యాలరావు, షేక్.మస్తాన్‌వలి, షేక్.బాషా, పి.శ్రీనివాసరావు, కుంబా శివయ్య తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిలో ఘనంగా మేడే వేడుకలు



ప్రజాశక్తి-తాడేపల్లి : ఉండవల్లిలోని సిపిఎం రాజధాని డివిజన్ కార్యాలయం వద్ద మేడేను పురస్కరించుకొని అరుణ పతాకాన్ని సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో హక్కులకై కార్మికులు సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. పల్నాడు జిల్లా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు జి.రవిబాబు మాట్లాడుతూ పెట్టుబడిదారీ వ్యవస్థ సంక్షోభంలో కూరుకుపోయిందని దానివల్ల సమస్యలు పెరుగుతున్నాయని అన్నారు. ఈ సమస్యలకు పరిష్కారం ఎర్రజెండానే చూపుతుందని, మేడే స్ఫూర్తితో సమస్యల పరిష్కారం కొరకు మరింత పట్టుదలగా పనిచేసేందుకు సిద్ధం కావాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వల్లభాపురం వెంకటేశ్వరరావు, రాజధాని డివిజన్ నాయకులు ఈమని రామారావు, పి రాఘవులు, ఎస్ ఇమ్మానియేల్ రాజు, కె.జగదీశ్వర్ రెడ్డి, పి గాంధీ, కె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ సెంటర్లో మాజీ వార్డు సభ్యులు బి కోటేశ్వరరావు, అంబేద్కర్ నగర్లో సిపిఎం శాఖ కార్యదర్శి ఎస్.ఇమ్మానియేల్ రాజు, జగజ్జీవన్ రామ్ సెంటర్లోని సిపిఎం పతాకాన్ని లంక తంబి, భగత్ సింగ్ రోడ్డు సెంటర్‌లో సిపిఎం పతాకాన్ని సిపిఎం నాయకులు కంచర్ల శేషయ్య, పెనుమాకలో సిపిఎం పతాకాన్ని సిపిఎం రాజధాని డివిజన్ నాయకులు ఎస్‌కె ఎర్రపీరు, పిడబ్ల్యుడి వర్క్ షాపు వద్ద సిఐటియు పతాకాన్ని సిఐటియు నేత ఆర్‌వి రాఘవయ్య అరుణ పతాకాలను ఆవిష్కరించారు. ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నులకపేటలోని యూనియన్ కార్యాలయం వద్ద, పలుచోట్ల జెండాలను యూనియన్ అధ్యక్షులు షేక్ శ్రీను, ఆర్.శ్రీనివాస్‌రాజు, షేక్ ఖాశీం, తదితరులు ఆవిష్కరించారు.

ఖర్చుల రిజిస్టర్లు పక్కాగా నిర్వహించాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు తప్పని సరిగా ఖర్చుల రిజిస్టర్లు పక్కాగా నిర్వహించాలని కేంద్ర ఎన్నికల కమిషన్ గుంటూరు తూర్పు, పశ్చిమ, తాడికొండ నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు వినోద్‌కుమార్ చంద్రవన్ తెలిపారు. బుధవారం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు కీర్తి చేకూరి, కె.రాజ్యలక్ష్మితో కలిసి పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎన్నికల వ్యయ విధానంపై వివరించి, అభ్యర్థుల వ్యయ రిజిస్టర్లను పరిశీలించారు.

విధుల నుండి అవుట్‌సోర్సింగ్ కార్మికుల తొలగింపు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు తూర్పు నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న గుంటూరు నగరపాలక సంస్థ 16వ శానిటరీ డివిజన్ 140వ వార్డు సచివాలయం పరిధిలో అవుట్‌సోర్సింగ్ విధానంలో ప్రజారోగ్య కార్మికురాలు గార్లపాటి లక్ష్మిని తక్షణం విధుల నుండి తొలగించామని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘన చేసే వారిని ఉపేక్షించబోమని, ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాల్సిందేనని స్పష్టం చేశారు.